# నాచారం పోలీస్ స్టేషన్‌లో సంక్రాంతి సంబరాలు






ఏ ఎం న్యూస్ ఓయూ:
నాచారం పోలీస్ స్టేషన్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం మహిళ పోలీస్ లు ముగ్గులు వేసి ఘనంగా పండుగను నిర్వహించారు.సి ఐ కొత్తపల్లి ధనుంజయ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు ప్రజలు ప్రత్యేకమైన సంక్రాంతి పండుగ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సీఐ ధనుంజయ గౌడ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటయ్య,మైబేల్లి,ప్రభాకర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ లో పూర్ణ అరుణ మౌనిక నాగమణి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




కూకట్పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ కు చెందిన మచ్చ నరేష్ బ్రెయిన్ స్ట్రోక్ వలన పెరిలాసిస్ రావడం తో నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారి సోదరుడు సురేష్ కూకట్పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా జివిఆర్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించడం జరిగింది. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1లక్ష 50 వేల రూపాయలు మంజూర్ చేయించడం జరిగింది. ఆ లెటర్ ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి భార్య సౌజన్య, తల్లి ముత్తమ్మ గార్లకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్‌కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెంకటేశ్వరనగర్‌లో ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండ రామాలయ బాలాలయం ప్రాంగణం లో గురువారం గోదాదేవి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. భక్తి ప్రపూరిత వాతావరణంలో శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా ఆలయ కమిటీ నిర్వాకులు నిర్వహించారు. ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై శ్రీ గోదారంగనాథ స్వామి దివ్య కళ్యాణాన్ని దర్శించి దేవుని అపార ఆశీస్సు లు పొందారు. కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పట్టించుకోండి

- ఆర్. వేణుగోపాల్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



సాధారణంగా పౌరులు తమ కాలనీ సమస్యల గురించి సంబంధిత శాఖలు ఇచ్చిన టోల్ ఫ్రీ నెంబర్లకు , కార్యాలయం నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు ఇస్తారు. వెంటనే వారికి ఫిర్యాదుకు సంబంధించిన టోకెన్ నెంబర్ వస్తుంది. అంతా బాగానే ఉంది మరి ఫిర్యాదు చేసిన రోజో, తర్వాత రోజో ఈసమస్యను పరిష్కరించాల్సిన అధికారులు, వారి సిబ్బందిని పంపించి నామమాత్రపు పనులు చేస్తూ చేతులు దులుపుకుంటూ వెళ్ళిపోతున్నారు. ఆ క్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ మెయిన్ రోడ్ 1540 పిల్లర్ నెంబర్ ఎదురుగా ఉన్న సందులో ఐదవ లైన్ లో ఉన్న గల్లీలో డ్రైనేజీ ఎగువ ప్రాంతం నుండి దిగువ ప్రాంతంలో ఉన్న స్థానికులు, సోషల్ వర్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. వేణుగోపాల్ ఇంటిముందు మ్యాన్ హోల్ లో డ్రైనేజీ జామైంది అని ఫిర్యాదు ఇచ్చారు. దానికి సంబంధించిన డ్రైనేజ్ ఓవర్ ఫ్లో 5516(8/1/2026) నెంబర్ వచ్చింది వారి చర వానికి. మళ్లీ యధా రాజా తథ ప్రజా అన్నట్లుగా వాటర్ పొల్యూటెడ్ సప్లై (కలుషిత మంచి నీరు ) ఫిర్యాదు ఇవ్వగా, టోకెన్ నెంబర్ 4694(13/1/2025) గా వేణుగోపాల్ కి నెంబర్ వచ్చింది. మామూలుగా డ్రైనేజీ శుభ్రపరిచే వాహనం వచ్చి నామమాత్రపు చర్యలు చేసి వెళ్ళిపోయింది. మళ్లీ మొదటికే అన్నట్లుగా మ్యాన్ హోల్ మొత్తం జామైంది. ఈ సందర్భంగా ఆర్. వేణుగోపాల్ మాట్లాడుతూ జలమండలి కి సంబంధించిన మేనేజర్ తో మాట్లాడాను అని, వారి దగ్గర నుంచి రెస్పాన్స్ లేదని అన్నారు. కొసమెరుపు ఏమిటంటే ఈ మ్యాన్ హోల్ ఎదురుగా ఉన్న భవనంలో జైనులు అతి పవిత్రంగా పూజించుకునే జైన్ మందిర్ ఉంది ఈ మ్యాన్ హోల్ ముందు నుంచే జైన్ లు పూజ చేయడానికి లోపలికి వెళ్తూ, వస్తూ ఉంటారు. పవిత్రమైన పూజలు చేసే ఆలయం ముందు ఈ మ్యాన్ హోల్ జామతో నిండిపోయి భక్తులకు ఇబ్బంది తో పాటు స్థానికులకు కూడా తీవ్ర ఇబ్బంది ఉంటుంది. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఏ.ఎం. న్యూస్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం రిపోర్టర్ ద్వారా సమస్యకు సంబంధించిన అధికారులను కోరుతున్నారు ఆర్. వేణుగోపాల్.

## ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ ఫేస్1లో ఏర్పాటు చేసిన భోగి మంటలు

ఎ ఏం న్యూస్ పటాన్చెరు :



రాబోయే ఉత్తరాయణంలో సుఖ సంతోషాలతో సానుకూల భక్తితో ముందుకు సాగాలని కోరు కుంటూ ఈభోగి మండల వేడుక జరుపుకుంటారు. అటువంటి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ సం గారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచ్ఎంసిలో కలిసిన తెల్లాపూర్‌లోని కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ఫేస్ 1 లోని మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో(మొదటి బ్లాక్‌కి సమీపంలో ఉన్న) భోగి పండుగ వేడుకలను స్థానికులతో కలిసి ఘనం గా జరిగారు ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ తో పాటు వారి టీం. భోగి పండుగ ముందు రోజు రాత్రి (సోమవారం రాత్రి నుండి కట్టెలు తీసుకుని వచ్చి వరుస క్రమంలో పేర్చి ) నుండే ఈ కార్యక్రమాలు రూపకల్పనకు శ్రీకారం చుట్టి తెల్లవారుజామునే సాంప్రదాయ పద్ధతిలో ఫేస్ వన్(1) లో ఉండే స్థానిక మహిళలతో కొబ్బరికాయలు కొట్టించి, హారతి కర్పూరం వెలిగించి భోగి మంటల వేడిలో ఒకరినొకరు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని అన్నారు




## బి.రూప ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



గత 15 సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతికి తన వంతు సహాయంగా చీరలు పంపిణీ చేసే మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అందరికీ అక్క ల ఉండే, సోషల్ వర్కర్, అక్క అని పిలిస్తే నేనున్నా అని పలికే, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బి. రూప. అటువంటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ సంవత్సరం(2026) కూడా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కు తెలియపరచి, వారి తండ్రి అయిన వి. చిన్న శ్రీశైలం యాదవ్ ఆశీస్సులు తీసుకొని, తనకు ఎప్పటినుంచో సహాయం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారి మనోహర్ సమక్షంలో, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే బాబాయ్ పి రమేష్ యాదవ్ చేతుల మీదుగా, యువ నాయకుడు వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్ కుమార్ యాదవ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో రూప 200 చీరలు జిహెచ్ఎంసి పారిశుధ్య మహిళా కార్మికులు కు, వారితోపాటు స్థానిక మహిళలకు పంచారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషించారు రూప కుమారుడు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతోష్. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,అనిల్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూప మాట్లాడుతూ గత 15 ఏళ్ల కిందట ఆలోచన వచ్చిందని అప్పటినుంచి ఈ చీరల పంపిణీ కార్యక్రమం కచ్చితంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం జవహర్ నగర్ లో బుధవారం జరిగింది.

## మాగంటి సునీత గోపీనాథ్ చేతుల మీదుగా క్యాలెండర్‌ని ఆవిష్కరింపజేసిన శ్రావణ్ కుమార్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ కి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి భోగి,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కృష్ణానగర్ (పునర్విభజనలో భాగంగా భాగంగా నూతన డివిజన్‌గా ఏర్పడిన) స్థానికుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్‌లో మంచిపట్టున పి. శ్రావణ్ కుమార్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిడికిలి బిగించి ఉన్న నూతన సంవత్సర (2026) క్యాలెండర్‌ని మాగంటి సునీత గోపీనాథ్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ క్యాలెండర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్న చిత్రం, దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఉన్న చిత్రం, బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ చిత్రం తో పాటు వివిధ హోదాల నాయకుల చిత్రాలు కూడా జతపరిచారు. పబ్లిక్ సర్వీస్, లీడర్షిప్, కమిట్మెంట్ అనే పదాలు ఉన్న వాటిని కూడా ఈక్యాలెండర్‌లో పొందుపరిచారు. చూడగానే ప్రతి ఒక్కరూ మెచ్చుకునే విధంగా ఈ క్యాలెండర్ ని రూపొందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు అజయ్, మధురానగర్ ప్రెసిడెంట్ ఆనంద్, ఇర్ఫాన్, పాషా, సందీప్, పవనం శివ శంకర్ మాల ( మీ బొట్టు శివ) ఫక్రుద్దీన్ ముష్రఫ్, పుట్టా రాకేష్ ( ఎల్లారెడ్డి గూడ ) పాల్గొన్నారు. శ్రావణ్ కుమార్ తో పాటు ప్రతి ఒక్కరు ఈ క్యాలెండర్ ను పట్టుకొని నూతన సంవత్సర, భోగి, సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు.

## ఈ.ఎల్. రామయ్య శాసనాల గాలయ్య, వారి టీం ఏర్పాటు చేసిన భోగి మంటలు..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



రాబోయే ఉత్తరాయణంలో సుఖ సంతోషాలతో సానుకూల భక్తితో ముందుకు సాగాలని కోరు కుంటూ ఈ భోగి మండల వేడుక జరుపుకుంటారు. అటువంటి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ లేబర్ అడ్డా వద్ద భోగి పండుగ వేడుకలను స్థానికులతో కలిసి ఘనంగా జరిగారు యూసఫ్ కూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ. ఎల్. రామయ్య, శాసనాల గాలయ్యతో పాటు వారి టీం. భోగి పండుగ ముందు రోజు రాత్రి (సోమవారం రాత్రి నుండి కట్టెలు తీసుకుని వచ్చి వరుస క్రమంలో పేర్చి) నుండే ఈ కార్యక్రమాలు రూపకల్పనకు శ్రీకారం చుట్టి తెల్లవారుజామునే స్థానిక మహిళలతో కొబ్బరికాయలు కొట్టించి, హారతి కర్పూరం వెలిగించి భోగి మంటల వేడిలో ఒకరినొకరు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఈ.ఎల్ రామయ్య మాట్లాడుతూ అంద రికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని అన్నారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ వివిధహోదాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## యాదాద్రి నృసింహుని దేవాలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట :
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.

## యాదగిరి నర్సన్నను దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట:



మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రజలందరికీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి ఆకాంక్షించారు.

## నరసింహా స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట:



తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ రేణుక యారా బుధవారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూజారులు ఆలయ మర్యాదల ప్రకారం జడ్జికి స్వాగతం పలికారు స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ పూజారులు, పండితులు వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## తార్నాక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భోగి మంటలు

ఏ ఎం న్యూస్ ఓయూ :



సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గ తార్నాక లో బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భోగి లిలి మంటలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుగుతున్న పండుగలు సంక్రాంతి పండుగ ముఖ్య మైన పండుగ అని అన్నారు ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండా లని ప్రజలు కొత్త జీవితాలు వెలుగొందాలని దేవుని వేడుకుంటూ అందరికీ సంక్రాంతి శుభా కాం క్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వెంకటేష్ గౌడ్,వేణుగౌడ్, శ్రీనివాస్ రాముపర్మ పాల్గొన్నారు.

## భరత్ నగర్ హరిహర క్షేత్రంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :





భరత్ నగర్ కాలనీలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ దైవిక కార్యక్రమానికి తూము శైలేష్ కుమార్ దంపతుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృప కటాక్షాలకు పాత్రులైనారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించి వేద పండితుల ఆశీర్వచనములతో ఆశీర్వదించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం నింపే పవిత్ర కార్యక్రమమని అన్నారు. ఇలాంటి దైవిక ఉత్సవాలు సమాజంలో శాంతి, సద్భావన, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాలలో నిర్వహించబడుతున్న ఉత్సవాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. భరత్ నగర్ కాలనీలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం భక్తులకు ఆధ్యాత్మిక ఆశ్రయంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, నిర్వాహకులు మరియు భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

